బెజవాడలో యోగాంధ్ర

● 2 కోట్ల మందికి యోగాసనాలు నేర్పడం లక్ష్యం ● విజయవాడ యోగాంధ్ర స్టీట్‌లో పోలీస్ యోగాంధ్రలో పాల్గొన్న సీఎస్ విజయానంద్, ఎంటీ కృష్ణబాబు

ఎన్టీఆర్,ఆంధ్రప్రభబ్యూరో: ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా 'యోగాంధ్ర' కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగులేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ట్రైనింగ్ ఇచ్చేందుకు ట్రైనర్లు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు.

యోగాంధ్రకు విశేష స్పందన....

యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నె తెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి. కృష్ణబాబు అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు.

కనులవిందుగా కళాత్మక యోగా.....

కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్వాసపై ఏకాగ్రత అనేది సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందంటూ యోగా, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఓం శాంతి బ్రహ్మకుమారీలు యోగా ఔత్సాహికులతో ధ్యాన సాధన చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీర పాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ఏపీఎస్పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామల్లేహి, మెడికల్ ఆఫీసర్ డా.వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు

● జూన్ 1న పిఠాపురం నుంచే రేషన్
● మొదట బియ్యం, పంచదార పంపిణీకి ఏర్పాట్లు

పిఠాపురం,ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ 1న పవన్ కల్యాణ్ ఇలాకా పిఠాపురం నుంచే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే అందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేస్తున్నారు. పట్టణంలోని షాపు నెంబర్ 14 నుంచి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభిస్తారు. అందుకు అనువుగా అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ నిర్వహించారు. దీనివలన రేషన్ దుకాణాలు దాదాపుగా కుదేలయ్యాయి. ప్రజలు దుకాణాలను దాదాపుగా మరిచిపోయారు. కూటమి ప్రభుత్వం ఎండీయూ వాహనాలు రద్దు చేసి, గతంలో మాదిరిగానే రేషన్ దుకాణాల్లోనే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. జూన్ 1 నుంచి రేషన్ షాపులను తెరవాలని ఆదేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల బూజు దులుపుతున్నారు. ఎలక్ట్రానిక్ కాటాలు, ఈ మస్తర్ మిషన్లు బయటికి తీస్తున్నారు. షాపులను సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కోటి 49 లక్షల రేషన్ కార్డులు, సుమారు 29, 796 రేషన్ దుకాణాలు వున్నాయి. అదనంగా మరో 4వేలు ఏర్పాటు చేయనున్నారు. కాకినాడ జిల్లాలో 6.43 లక్షల రేషన్ కార్డులు వుంటే 1,060 దుకాణాలు రేషన్ పంపిణీకి సిద్ధమవుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నుంచే సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ పంపిణీ ప్రారంభించనున్నారు. స్థానిక నూకాలమ్మ గుడి సమీపంలోని షాపు నెంబర్ 14లో ఆయన లాంఛనంగా రేషన్ పంపిణీ ప్రారంభిస్తారు. ఇప్పటికే అధికారులు దుకాణాన్ని పరిశీలించారు. అక్కడే చిన్నపాటి సభ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం బియ్యం, పంచదారను పంపిణీ చేయనున్నారు. భవిష్యత్‌లో నూనె, కందిపప్పు, గోధుమలతో పాటూ నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేసే యోచన చేస్తున్నారు.

దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇళ్ల వద్దకే రేషన్ అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎండీయూ వాహనాలు అమలులోకి వచ్చిన దగ్గర నుంచీ సుమారు నాలుగేళ్ల పాటు రేషన్ దుకాణాల్లో ఈ పాస్ మిషన్లు, ఎలక్ట్రానిక్ కాటాల వినియోగం లేదు. దీంతో అవి కాస్తా మూలన పడి పని చేయడం లేదు. నూతనంగా దుకాణాలు తెరుస్తున్న తరుణంలో వాటి సర్వీసింగ్‌ను ప్రభుత్వమే ఉచితంగా చేపడుతోంది. పని చేయని మిషన్లను టెక్నీషియన్లు వచ్చి సరిచేస్తారని మంత్రి ప్రకటించారు.

ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు

ఇకపై ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు పని చేయనున్నాయి. ప్రతి నెల 1 నుంచి 15 వరకు వరకూ రేషన్ పంపిణీ జరుగుతుంది. ఆదివారాల్లోనూ దుకాణం తెరవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 15 రోజులూ దాదాపు అన్ని రోజుల్లోనూ వినియోగదారులకు రేషన్ షాపు అందుబాటులో ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఇక ప్రజల ఇబ్బందులకు చెక్

● అందుకే డిపోల్లో రేషన్ సరుకులు
● రేషన్ మాఫియాకు కట్టడి
● ఐదులోపే వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు సరఫరా
● పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,ఆంధ్రప్రభ: ''ఎండియూ వాహనాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు... వాహనం ఎప్పుడొస్తుందో తెలియక పనులు మానుకొని ఉండాల్సి వస్తోంది... పైగా రేషన్ మాఫియాకు కూడా ఎండీయూ వాహనాలతో ఆస్కారం ఏర్పడింది... ప్రజల ఇబ్బందులు.. రేషన్ మాఫియా కట్టడి కోసమే చౌక డిపోల్లో రేషన్ సరుకులు ఇస్తాం.... ఇకపై ఆదివారం కూడా రేషన్ సరుకులు తీసుకొవచ్చు'' అంటూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రేషన్ డీలర్లు కూడా ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన కోరారు. వచ్చే నెల 1 నుంచి రేషన్ దుకాణాల నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి ఏర్పాట్లలో భాగంగా విజయవాడ మధురానగర్ ప్రాంతంలోని 218 రేషన్ షాపును గురువారం పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్‌తో కలిసి మంత్రి నాదెండ్ల ట్రయల్ రన్ పరిశీలించారు. 'ఈ-పోస్'లో లాగిన్ నుండి కార్డు నెంబరు ఎంటరయ్యే విధానం కార్డుదారుని వేలిముద్ర, కంటిపాప ద్వారా సరుకులు నమోదయ్యే విధానం డీలర్ ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో పనులు మానుకొని రేషన్ వాహనం కోసం ప్రజలు ఎదురు చూడాల్సి వచ్చేదన్నారు. రూ.వేల కోట్లు దుర్వి నియోగం చేసి ప్రజలకు ఉపయోగపడని విధానం గత ప్రభుత్వం అమ లు చేసిందన్నారు. ప్రజల ఇబ్బందుల ను దృష్టిలో ఉంచు కొని రేషన్ డిపోల ద్వారానే సరుకులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే 95శాతం కార్డులకు ఈకేవైసీ చేసినట్లు చెపుతూ కోటి.46 కార్డులకు వచ్చే నెల నుంచి డిపోల ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

Sl. No.	Tender Notice No.	ECV in Rs.	Last Date & Time
1	20/2025-26/EE-IX/VMRDA, Dt. 26-05-2025	12,92,881/-	10-06-2025 - 3.30 P.M.
2	21/2025-26/EE-IX/VMRDA, Dt. 26-05-2025	21,11,120/-	10-06-2025 - 3.30 P.M.

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ ఆక్సిలిరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సి-పిఎసిఇ)
ఐఐసిఎ బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ పి-6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మానేసర్, గుర్గాం, హర్యానా- 122050, ఇమెయిల్ : roc.cpace@mca.gov.in

ఫారం నెం. ఎస్‌టికె-6
బహిరంగ ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (2) మరియు ఉప సెక్షన్ (4) మరియు కంపెనీల (కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు) రూల్స్, 2016 యొక్క రూల్ 7ను అనుసరించి)

బహిరంగ ప్రకటన : ఆర్‌ఓసి/సి-పిఎసిఇ/ఎస్‌టికె-2/248(2)/2025-26/451 తేది : 20-05-2025

రిఫరెన్స్

(1) దిగువ వాటికి సంబంధించి కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 248 క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (8) కంపెనీల పేర్లు తొలగించుట లేదా కొట్టివేత విషయంలో.

క్ర.సం	పని ఐటం	సిఐఎన్	కంపెనీ పేరు
1	AB3846029	U72900AP2022PTC122920	ఎఫిసిటీ ఇఆర్‌పి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
2	AB3743250	U74999AP2017PTC105959	వెల్లియంగిరియోగిస్ ప్రైవేట్ లిమిటెడ్
3	AB3595002	U74900AP2012PTC085127	విఎస్‌కె ఔట్లియర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
4	AB3594521	U66190AP2023PTC112260	వోగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
5	AB3557361	U74999AP2019PTC111281	స్ట్రింజ్ లైఫ్‌స్టైల్ ప్రైవేట్ లిమిటెడ్
6	AB3419521	U74999AP2017PTC107030	ఫ్లైండింగ్‌పాత్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
7	AB3392223	U74999AP2019PTC112565	తేజశ్రీ ఎక్స్‌పోర్ట్స్ & ఇంపోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
8	AB3279453	U40200AP2003PTC041785	ఎకో కార్పన్ ప్రైవేట్ లిమిటెడ్

(2) ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 248(2) క్రింద కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయడానికి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలకు పైన పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులు స్వీకరించబడినవి. వారు స్థాపించిన ఒక సంవత్సరంలోపు వ్యాపారాన్ని ప్రారంభించడంలో విఫలమయ్యారు లేదా కంపెనీ(లు) వెంటనే గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల కాలవ్యవధి కొరకు ఎటువంటి వ్యాపారం లేదా కార్యకలాపాలను నిర్వహించడం లేదు మరియు ఎటువంటి దరఖాస్తు చేయలేదు. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 455 ప్రకారం నిద్రాణస్థితిలో ఉన్న కంపెనీ స్థితిని పొందడం కోసం లేదా మెమోరాండంకు కంపెనీ(లు) నిద్రాణమైన కంపెనీ/సభ్యుల హోదాను పొందడం కోసం అటువంటి వ్యవధిలోపు వారు చేపట్టిన సభ్యత్వాన్ని చెల్లించలేదు. కంపెనీని స్థాపించిన సమయంలో చెల్లించండి మరియు సెక్షన్ 10ఎ లోని సబ్‌సెక్షన్ (1) కింద దాని స్థాపించిన నూట ఎనభై రోజులలోపు ఈ ప్రభావానికి సంబంధించిన డిక్లరేషన్ ఫైల్ చేయబడలేదు సెక్షన్ 12లోని సబ్-సెక్షన్ (9) ప్రకారం భౌతిక ధృవీకరణ తర్వాత అది/వారు తమ వ్యాపారాన్ని లేదా కార్యకలాపాలను కొనసాగించడానికి ఇష్టపడలేదు. అయితే కంపెనీ యొక్క రిజిస్ట్రేషన్‌ను కంపెనీ రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయమని/కొట్టివేయమని అభ్యర్థించారు.

3) తదనుగుణంగా, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేయాలని ప్రతిపాదించారు.

4) ప్రతిపాదిత తొలగింపును వ్యతిరేకించే లేదా కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేరు కొట్టివేయుటకు అభ్యంతరం తెలిపే ఎవరేని వ్యక్తి ఇట్టి నోటీసు ప్రచురణ తేదీ నుండి ముప్పై రోజులలోపు పైన తెలిపిన కార్యాలయ చిరునామాకు అతడు లేదా ఆమె అభ్యర్థనను పంపవచ్చు.

సం/- ఇర్ఫాన్ టిర్కీ
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ ఆక్సిలిరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0199/2526

కృష్ణమ్మ పరవళ్లు ప్రాజెక్టులకు జలకళ

● ఇటు తుంగభద్ర.. అటు జూరాలకు వరద ● శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ● ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి షురూ

కర్నూలు,ఆంధ్రప్రభబ్యూరో: నైరుతి రుతుపవనాలు రాకతో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా కృష్ణా ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంటున్నాయి. నైరుతు రుతుపవనాల రాక ముందే, ఉపరితల ఆవర్తనంతో కర్ణాటక, మహారాష్ట్రలో వానలు దంచి కొట్టాయి. గత వారం, పది రోజులుగా మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. తుంగ, భద్ర రిజర్వాయర్లు పొంగిపొర్లుతున్నాయి. ఆ వరద నీరంతా తుంగభద్ర జలాశయానికి వచ్చి చేరుతోంది. గంటగంటకూ తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం పెరుగుతోంది. ఈ భారీ వర్షాల కారణంగా తుంగభద్రతో పాటు కృష్ణానదికి వరద పోటెత్తుతోంది.

తుంగభద్ర డ్యాంకు కొనసాగుతున్న వరద

కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల నేపథ్యం లో తుంగభద్ర డ్యాంకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి సుమారు 12,700 క్యూసెక్కుల నీటి ప్రవాహం డ్యాంలోకి వచ్చి చేరుతోంది. ఇందులో తుంగ నుంచే 18,010 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. ఇక జలాశయం నుంచి దిగువకు 188 క్యూసెక్కులు విడుదలవుతోంది. తుంగభద్ర డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు కాగా, 1591 అడుగులుగా ఉంది. డ్యాంలో 105 టీఎంసీల నీటి నిల్వలకు గాను, 12.333 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. మొత్తంగా గత వారం రోజుల్లో తుంగభద్రలో సుమారు 6 టీఎంసీలకు పైగా నీటి నిల్వలు పెరగడం గమనార్హం. ఇక కర్నూలు జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా సుంకేసుల బ్యారేజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజ్ పూర్తిస్థాయి నీటి మట్టం 1.20 టీఎంసీలుగా కాగా, అదే స్థాయిలో నీటిని స్థిరంగా నిల్వ చేశారు. ఇక ఎగువ నుంచి 4వేల క్యూసెక్కుల పైగా నీటి ప్రవాహం చేరడంతో 4 గేట్లను ఎత్తి దిగువకు 4379 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

జూరాలకు భారీ వరద

ప్రస్తుతం కృష్ణా నదిపై ఉన్న జూరాల డ్యాం పొంగిపొర్లుతోంది. జూరాల డ్యామ్‌కు ఎగువ నుంచి 86,378 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో డ్యాంకు చెంద న 12 గేట్లను ఎత్తి 40వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారానికి లక్ష క్యూసెక్కుల ప్రవాహం పెరిగే అవకాశం ఉందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. జూరాల నుంచి నీటి విడుదలతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి కృష్ణా వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల పూర్తి స్థాయి నీటి మట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 318.490 మీటర్లకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 5.928 టీఎంసీల నీటి నిల్వలున్నాయి.

శ్రీశైలంకు వరద ప్రవాహం

ఎగువన కురుస్తున్న వర్షాలతో పాటు ఉప నదులకు వరదనీరు పోటెత్తడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద తాకిడి పెరిగింది. ప్రతి ఏటా జూన్ చివరలో వరద ప్రారంభం అవ్వనుండగా ఈసారి అకాల వర్షాల కారణంగా ముందస్తుగానే శ్రీశైలం డ్యామ్‌కు వరద వచ్చి చేరుతోంది. గురువారం సాయంత్రం జూరాల నుంచి 82 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, ఇక కర్నూలు జిల్లాలోని సుంకేసుల బ్యారేజ్ నుంచి 4379 క్యూసెక్కుల నీరు శ్రీశైల జలాశయానికి చేరుతోంది. దీంతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 817.70 అడుగులకు చేరుకుంది. ఇక జలాశయంలో 39.1450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ముందస్తుగానే వరద ప్రారంభం కావడంతో అప్రమత్తమైన అధికారులు ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉదయం 3.388 క్యూసెక్కుల నీటిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించారు. ఎగువ నుంచి నీటి ప్రవాహం చేరడం, తక్షణమే తెలంగాణ పరిధిలోని ఎడమ విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తికి నీటిని వినియోగించడం చక చకా జరిగిపోతున్నాయి. నైరుతి రుతుపవనాల ఆగమనం, ఆరేబియా సముద్రంలో అల్పపీడనం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి.

ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

కార్యాలయం : ఫ్లాట్ నెం. 102, ఒపెల్స్ ది ఐకానిక్, డి. నెం.9-29-7/2, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం - 530003, ఆం.ప్ర, ఇండియా , సిఐఎన్:ఎల్05001ఎపి1968పిఎల్‌సి094913

31 మార్చి, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు

(ఇపిఎస్ మినహా ఐఎన్‌ఆర్ లక్షలలో)

క్ర సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం కొరకు			ముగిసిన సంవత్సరం	
		31.03.2025	31.12.2024	31.03.2024	31.03.2025	31.03.2024
		(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేసినవి)	(ఆడిట్ చేసినవి)
1.	కార్యకలాపాల నుండి ఆదాయం	1,786.46	1,469.76	1,020.95	4,808.77	2,826.19
2.	నికరలాభం /(నష్టం) కాలానికి (పన్ను మినహాయింపు దగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు #)	(42.55)	42.29	32.60	43.33	63.63
3.	నికరలాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపుదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత #)	(42.55)	42.29	32.60	43.33	63.63
4.	నికరలాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపుదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత#)	(21.63)	18.75	24.64	23.13	46.15
5.	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం/(నష్టం) కాలానికి (పన్ను తరువాత) చేరియున్నది)	(16.76)	13.84	23.85	24.15	45.66
6.	ఈక్విటీ వాటా మూలధనం	665.67	665.67	665.67	665.67	665.67
7.	రిజర్వులు (ముందు సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)	1,113.57	1,089.43	1,089.43	1,113.57	1,089.43
8.	ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు (ఐఎన్‌ఆర్10/- చొప్పున) (వార్షికం కానివి)					
	1) బేసిక్	(0.32)	0.28	0.37	0.35	0.69
	2) డైల్యూటెడ్	(0.32)	0.28	0.37	0.35	0.69

సూచనలు : సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ తో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా మెట్రో పాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఇ) యొక్క వెబ్‌సైట్ https://www.msei.in/ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ssflimited.com పై కూడా అందుబాటులో కలవు.

తేది : 29-05-2025,
ప్రదేశం : విశాఖపట్నం

పూర్తి ఫలితాల కొరకు స్కాన్ చేయగలరు

ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్ కొరకు
సం/- వి. పద్మనాభం,
మేనేజింగ్ డైరెక్టర్ (DIN: 01246827)

జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన

● రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడంపై నిరసన
● ఏపీలో జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
● విశాఖలో రాష్ట్రకార్యవర్గం సమావేశంలో కీలక నిర్ణయాలు

ఆంధ్రయూనివర్సిటీ, విశాఖపట్నం బ్యూరో, ఆంధ్రప్రభ: దేశ వ్యాప్తముగా జర్నలిస్టులకు సంబంధించిన రెండు కీలక చట్టాలను కేంద్రం రద్దును నిరసిస్తూ జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్..వెంకటరావు, ప్రధాన కార్యదర్శి జీ ఆంజనేయులు ప్రకటించారు. గురువారం ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్‌లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ, కేంద్రం తాజాగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని అందులో రెండు జర్నలిస్టులకు సంబంధించినవి ఉన్నాయన్నారు.. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపులు చట్టం 1958 రద్దు చేసిన వాటిలో ఉన్నాయన్నారు.. వీటిని తక్షణమే పునరుద్ధరించాలని జూన్ 9 న నిర్వహించే జాతీయ కార్మిక సంఘాలు ఆందోళనలో జర్నలిస్టులు కూడా పాల్గొనాలని వీరు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన తప్పదని రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటరావు, జి. ఆంజనేయులు పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేటికి అక్రిడేషన్‌లు కొత్తవి మంజూరు చేయలేదన్నారు అలాగే ప్రభుత్వాలు మారినప్పటికీ జర్నలిస్టులు ఇళ్లస్థలాలకు సైతం నోచుకోలేదన్నారు.. 11రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ పథకం అమలు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,. ప్రమాద బీమా పునరుద్ధరించాలని ఇలా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు వీరు చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు నివేదిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడులు నిరోధానికి ప్రత్యేక చట్టం చేయాలని అలాగే జర్నలిస్టులకు పత్రిక స్వేచ్ఛ కల్పించాలని తీర్మానములు చేసారు.. ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ కు సంబంధించిన నూతన వెబ్‌సైట్‌ను